The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారములు ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర మాఘ బ॥ ౯ బుధవారము 11-2-31 | సంచిక ౭౪

శ్రీ కృష్ణ దేవరాయలు

శ్రీయుత ఆర్. సుబ్బారావుగారు
ఎం. ఏ. ఎల్ టి.

వీరపూజ

నేడు కృష్ణదేవరాయల పట్టాభిషేకోత్సవమని మనమందర మిచట సమావేశమయినాము. మనకు లభించు కొలది పవిత్ర దినములలో నిదియొక గుణశ్రేష్ఠమైన దినము. ఏలనన వీర పూజ యనునది గొప్ప మహత్తుతో గూడియున్నది. అట్టి వీర పూజ మనకు యిప్పుడు చేకూరినది. వీరుడనగా సత్యాన్వే షణుడు త్రికరణశుద్ధి గలవాడు. ఏపనిజేసినను [illegible] కర్తవ్యమును తెలిసికొని, యదే లక్ష్యముగాగొని దాని ఫలిత ములు మనసునంటనీయక నిర్మలప్రసాదమును భావముతో జేయువాడు. ఇట్టి ఆదర్శముగల వ్యక్తియే [illegible] మార్గము ద్రొక్కినను వీరరసము నొలికించుచునే యుండును, అట్టి వీర సజ్జన సాంగత్యము భౌతికముగా లభించకపోయినను మాన సికముగా నైనను యెప్పుడైతే చేతుమో అప్పుడు తప్పకుండా మనకు త్రిగుణములు [illegible] కలుగగలవు. వీరులు జ్యోతిధారలు' (Light fountains) అని ఆంగ్ల కవి యొకడు కార్లైలు వచించియున్నాడు. అనగా సర్వకాలము లందును వారు మనకు జ్ఞానము నిచ్చుచుందురని యభిప్రాయ ము. ఈ జ్ఞానదాయుల సాంగత్యము మన కన్నులకు ప్రత్యక్ష గోచరమగునట్లు చేయును. మహామహాంధత దొలగి జ్ఞానో దయము గలుగును. మనము ప్రమాద విషయములనుండి మరలి సత్యాన్వేషణుల మగుదుము. అందుచేత మనశ్శాంతియు పవిత్రానందమును గలుగును. ప్రజ్ఞావంతులము, కార్యసాధనా సమర్థులము అగుదుము. ఇటు మనల ప్రజ్ఞావంతులజేసి పవి త్రులజేసి, ఆనందము నిచ్చునది గనుకనే యీ వీరపూజ [illegible] యని కూడ తెలుపగలము. ఇట్టి పూజా స్థానములో శ్రీకృష్ణదేవరాయ లొక్కడు

పూర్వౌన్నత్య స్మరణము

నేటి వీరపూజ మనకు యింకొక విధముగ కూడ తోడ్పడుచున్నది. మనయొక్క పూర్వౌన్నత్యమును దృగ్గోచరము చేయుచున్నది. ఇప్పుడు మన నాగరికత [illegible] స్థితులు యిప్పటి నాగరికత, యీ నాగరికత చాటున మరుగైపోయిన కీర్తులు గల నిజసౌఖ్య సంపదలు సర్వజన విదితము. పూర్వమీ వీర శ్రీ కృష్ణదేవరాయల కాలమున దేశమీ సందర్భములలో నెట్టి స్థితిలో నుండెడిదో పోల్చిచూడ నవకాశము గలుగును. మన మాతృభూమి యెట్టి యైశ్వర్యముతో తులతూగునో గోచ రింపగలదు. మన వర్తమాన భూతస్థితులకు మనకు విషాదా నందము గలుగును.

మార్పుల కాలములో విజయనగర ప్రశంస

ఇంతేగాక మనము స్మరించు వీరుని కాలము ముఖ్య మైన మార్పులతో గూడియున్నది. క్రీ. శ. మొదటి సహ స్రము ముగియునాటికే హిందూ స్వాతంత్ర్య సమరములు ప్రా రంభమైనవి. ఈ రాయలవారి కాలమునకు ఉత్తర హిందూ స్థానమంతయు హిందూరాజ్య రూపము గోలుపోయినది. దక్షిణ హిందూస్థానములోని హిందూ స్వాతంత్ర్యము మరి యు కూడ నాశనమగునట్లున్న తోచుచున్నది. అట్టి మహా ప్రమాదపు సమయములలో విజాతీయ దాడులను అరికట్టి హిం దూ వ్యక్తుల నిలుప సమర్థమైన హిందూరాష్ట్రములు కొన్ని కల వు. అట్టివానిలో విజయనగర సామ్రాజ్యము ముఖ్యమైనది. కృతజ్ఞులు నేటికిని కొనియాడదగినది. అట్టి సామ్రాజ్య ప్రశం సయు మన సహజ స్వాతంత్ర్యాభిలాష ప్రజ్వరిల్ల జేయును.

విజయనగర రాజ వంశ ప్రఖ్యాతి

ఈ విజయనగర రాష్ట్రము ప్రస్తుతము హంపి శిథిలము లనుబడునట్టిన్ని పూర్వము విజయనగరము విద్యానగరము యను సార్థకనామద్వయముచే రాజిల్లుచున్న ముఖ్య పట్టణ మును గలిగి యున్నది. ఇది పవిత్ర తుంగభద్రానది యొడ్డున హాస్పేటకు రమారమి యెనిమిది మైళ్ల దూరములో యున్నది. ఈనగర నామమునుబట్టియే అది సకలవిద్యా సంపత్తుచే శోభిల్లుచుండెననియు అప్రతిమశూరాగ్రేసరుల పుట్టినిల్లనియు మనమూహింపవచ్చును. అది నైసర్గిక దుర్గమై, సకలసౌఖ్య నిలయమై సైన్యబలముతో రాజిల్లుచు శిల్ప చాతు ర్యదర్శకమై విలసిల్లుచుండెడిది. [illegible] శతాబ్దములోనే అన గా మొదటి దేవరాయలనాడే సంస్కృతాంధ్ర కర్ణాటక భాషలభివృద్ధి గలిగియున్నట్లు చరిత్రకారులు వ్రాసినారు. అట్టి సుప్రసిద్ధ నగరమునకు సాటిలేని యంశములలో అందరి కన్న యెక్కువ వైభవ పరాక్రమములు గలిగి, మనకు అను దిన ప్రాతస్స్మరణీయుడయిన కృష్ణరాయల చరిత్ర నేడు జ్ఞప్తికి తెచ్చుకొనుట పవిత్రానంద జనకమును సన్నతాదర్శ దాయకమును అగును.

భాషా నిలయము రాయల వ్యక్తి సూచన

మరియు కృష్ణరాయలకు ముఖ్యమైన ప్రేమాస్పదము మన ఆంధ్రభాషను మన మాతృభాషను వృద్ధిజేయు సమష్టిన [illegible], యేవ్యక్తి పేరట స్థాపితమైన ఆంధ్రభాషా నిలయము నందే యీ స్మరణజేయుట మన యుత్సాహమును రెట్టించు చున్నది.

జననము

విజయనగర రాజ్య వంశములలో ద్వితీయ వంశమైన తుళువ వంశమునకు జెందినట్టిన్ని వరాహ పురాణమునకు కృతి కర్తయైన [illegible] భార్యలలో రెండవ భార్యయగు నాగలాంబిక కన్న యీ కృష్ణదేవరాయలు జనించెను. వీరి జన్మదినము క్రీ. శ. ౧౪౭౧లో ననియు క్రీ. శ. ౧౪౮౭ లో ననియు భిన్నాభిప్రాయములు గలవు.

౨. అతడు తెలుగువాడు

తుళువ వంశజుడగుటచే తుళు అను దేశములోని కర్ణా టకుడని కొందరనెదరు. కాని యతని బంధువులును తెనుగు నభివృద్ధి జేయుటయును, తన ఆముక్తమాల్యద లో "దేశభాషలందు తెలుగు లెస్స" యని మాతృభాష ప్రేమ వెల్లడించు పద్యరచన జేయుటయును, యితని వంశకర్తలకే కలుగు కృతులు పుచ్చుకొనిన తెనుగు గ్రంథముల బట్టియు ఆంధ్రుడని మనము నమ్మవచ్చును.

(౧, ఇతని తండ్రి) [illegible]—ఆంధ్రజైమిని భారతము నకు కృతిభర్త.

(౨) ఇతని తండ్రి తెలుగు వరాహ పురాణమునకు కృతిభర్త.

(౩) ఇతడు మను చరిత్ర పారిజాతాపహరణములకు కృతిభర్త.

(౪) ఇతడే [illegible]—మనుచరిత్రము కృతికర్త.

పట్టాభిషేకము

ఇతడు ౧౫౦౯ [illegible] నాల్గవ తేదీన పట్టాభిషిక్తుడయ్యెను.

ఆదర్శకుడు

రాజ్యభారము వహించి యనుటకు తోడ్పడుట ధర్మని ర్వహణమార్గదర్శకుడుగా నడచుకొనిన రాజుగాని సౌఖ్యము లతో తులతూగి నర్తించుచున్నాడు కాడు. ఈ సంగతులే ఆముక్తమాల్యదలో రాజనీతి ప్రసంగమందును బోధించి యున్నాడు.

అయన సాధారణ యెత్తు గలిగి సుందరాకారము సుఖవర్చస్సుతో నొప్పుచు, దృఢ శరీరుడై అన్ని విద్య ముల శరీర పరిశ్రమలను ప్రతిదినము చేయుచుండెడివాడట. పరస్త్రీలయందు సోదరీభావము జూపువాడట. వారి [illegible]

(మూడవ పేజి చూడుడు)

* శ్రీ కృష్ణరాయల పట్టాభిషేకోత్సవ సందర్భమున శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయములో [illegible] నాడు చేయబడిన ఉపన్యాస సంగ్రహము.

[illegible] తిరువాయి

...ఫ్రాజ్య [illegible] అయుధము ... రాజవిరోధ్యము తెలియవచ్చుచుండెను

ఉద్యోగము, బుద్ధిబలమున్ను మంత్రశక్తియు ... మాగా గలుమన్గతి ... పాలనయందు ... ఈ ఫ్వరాత్రియు సేనాధిపత్యము వహించినట్లుగూడ నగుపించు చున్నది ఇతనిని రాయలవారు ,అప్పాజీ (నాయనగారు) యని పిలుచుచుండెడివారట. ఈ పిలుపే రాయలవారికి మంత్రిమూరవలి పితృవాత్సల్యము విహించుచున్నది

వీరు రాజ్యమునకు వచ్చునరికి కొందరు సామంతరాజులు స్వతంత్రాభిలాష గలవారగుట చేతనున్ను, పూర్వ గత రాజ్యముల తిరిగి పొందుటకు వంశమునకు దేయు దైర్యముతోను ౧౫౧౨ లో ... దిగ్విజయ యాత్రకు వెళ్లి కర్ణాట ... దేశముల స్వాధీనము చేసుకొనెను. ౧౫౧౩ లో పూర్వదిగ్విజయ యాత్రకై ఉదయగిరి,కొండవీడు మొదలగు దుర్గములను స్వాధీనము చేసికొనెను రాజమహేంద్రవరము ముదలగు స్థలములను ... ఇతడు 1520 లో రాయచూరుపై దాడివెడలి 7,03,000 కాల్బలము 326,000 గుఱ్ఱములు 551 ఏనుగులతో మొత్తం 10 లక్షలతో దాడివెడలి వారినోడించెను. అప్పుడే బీజపూర్ సుల్తాను అదిల్ షాహ నోడించెను. అప్పుడే కలుబరిగి దుర్గమును వశపరచుకొనెను కొని ఆ కలిబరిగిబహామని వంశముల దగుటచే ఆ సంతతివాని నే సింహాసనాధిపుని చేసెను ఇందువలననే శాసనములలో ఇతనికి యవనరాజ్యస్థాపనాచార్యుడను బిరుదువచ్చె. ఇట్టి యోధుని కెంత సైన్యముండెడిదో యాలోచింపగలము. అవసరమగుచో 20 లక్షల సైన్యము సిద్ధముజేయుశక్తి యుండెడి దని చరిత్రకారులు వ్రాయుచున్నారు. పశ్చిమదేశస్థుని క్రాంవెల్ (Cromwell) తో పోల్చినారు. ఇతడు సముద్రతీరమునుండి పట్టణములవరకు గలిగి 900 మైళ్ల సముద్రతీరము గలదేశము నిరాటంకముగా హిందూ సామ్రాజ్యముగా పాలించెను ... ఇతని సేనాధిపతులలో 15 లక్షల వర్తావుల యాదాయము గలవాడుండెను. రాయవాచకములో ఇతడు అవాష్ట ... జయించినట్లున్నది. యోధవీరుడన నితడేగదా!

ఉదారశత్రువు

ఇంతటి యోధవీరుడు పగతో గూడుకొనియుండునా? ఉష్మకోటను జయించి తిరిగి వాని కిచ్చివేసెను కళింగ దేశాధిపతి వీరభద్ర గజపతి ... పరపట్టె ... రాజ్యము వారి కిచ్చెను కలబరిగి సంస్థానాధి కారాజ్య మిచ్చెను. రాయచూరు యుద్ధములో సైనికుల వధింపవలదని యాజ్ఞ నిచ్చెను. ఇకచెప్పవలెను ... ప్రూరము ... లేక.

సబ్ ఏజెంటు కావలయును

నిజాం రాష్ట్రము నందలి జిల్లాలలో అమెరికన్ ... లు, మట్టినూనె గ్యాసునూనె తెల్లది [illegible] వివిధ ... (బ్రి)కేటింగ్ ఆయిల్సు Lubricating oils , వగైరా వగైరా కమిషన్ పద్ధతులపై విక్రయించుటకు సబ్ ఏజంట్లు కావలయును. [illegible] దిగువవారికి వ్రాయుడు.—

మేనేజింగు ఏజెంటు

ది అమెరికన్ ఆయిల్ కంపెని హైదరాబాదు

పర్మినెంట్ ... , గుల్బార్గ (రెసిడెన్సి)

పింగళి నుదర్శన రెడ్డి ప్రొప్రైటరు ... రాష్ట్రమునకు ... ఏజెంటు

American oil Co. [illegible]

౧౩౩౮ ఫ.
సంఖ్యాపరిగణన శాఖానివేదిక

Statistics Department

సంఖ్యాపరిగణనశాఖ (మహాకమే ఏతాను మూమారు) యొక్క ౧౩౩౮ ఫ నివేదిక ఇటీవల ప్రకటింప బడినది. నివేదిక కాలమున అనగా 1338 ఫ ఆజురునెలనుండి ఇస్ఫందార్ మాసాంతమువరకు రహెమతుల్లా సాహెబ్ శాఖాధ్యక్షులుగ పనిచేసిరి అటుపిమ్మట వీరు వాండేను అప్పలు కాలుక్దారుగ నియమింపబడుటచే ఈ శాఖనుండి వెడలిరి. వీరి యనంతరము అబూసుహులమ్రద సాహెబ్ తాత్కాలికాధ్యక్షులై యుండిరి. వీరు 1338ఫ ఆబాన్ 16 వ తేదివరకుమిస్టరు ఏ. హాల్. బిన్ని ఐ. సి యస్ గారి క్రిందను తదనంతరము మిస్టరు టి జె టాస్కరు ఒ బి ఇ ఐ సి యస్ గారి క్రిందను శాఖాకార్యములను నిర్వహించిరి మీరు మొహియుద్దీను గారు సహాయకులుగా నుండిరి.

ఈ శాఖయొక్క పనులు

పారిశ్రామిక వ్యాపారములైన పైని వర్షము మున్నగు విషయముల గూర్చి సంఖ్యల సమకూర్చుట వాని వివరములు తెలుపుట ఈ శాఖాప్రధానకార్యము ఇట్టి సంఖ్యల తెలుపు నివేదిక నైజాం ప్రభుత్వమునకును బ్రిటిషు ప్రభుత్వమునకును వ్యాపారస్థులకును ప్రజలకును దేశస్థితి కనుగొనుటకు గాను ప్రకటింపబడుచున్నది. ఇందుకొన్ని విషయములు ప్రభుత్వగెజెటు (జరీదా) లో ప్రకటింపబడు చున్నవి వ్యాప్తివివరముల ప్రకటించు యేర్పాటులును జరుగుచున్నవి

కాలమాన నివేదికలు

ఈ నివేదికలు తహసీల్దారులవలన ఈ శాఖాకార్యస్థానమునకు పంపబడుచున్నవి. వీరు కాలస్థితిగతులను గూర్చి పైరులగూర్చి వివరములతో తమ నివేదికలసిద్ధముచేసి పంపుదురు. ఇట్టి రిపోర్టులను ఎలసిన తక్షణమే ప్రభుత్వమువారికి పత్రికలకు ప్రజలకు తెలుపుటకుగాను ప్రతి మంగళవారము వారపు మధ్యాహ్నము ప్రకటింపబడుచుండును.

పైరుగార్దునకు భూవ్యాధాము శాఖవారికి తెలుపుటకై ప్రత్యేక రిపోర్టొకటి నలూకాల స్థితిగతుల తెలుపు చు కృషికులకాసక్తి గురించియు మరొక రిపోర్టును సిద్ధముచేసి ప్రతి మంగళవారము పంపబడుచుండును. ఈ నివేదికా కాలమున రాయచూరు జిల్లాలోని అలంపూరు తప్ప మరి తాలూకాల కాలస్థితి బాగుగా లేకుండెను

వర్షమును తెలుపు రిజిస్టరులు

ఆయా వార మాస కాల వర్షరిపోర్టులు సక్రమముగా వ్రాయబడి తెలియజేయబడుచున్నవి దీనివలన వర్షముయొక్క పూర్వ పక్షములు బాగుగా తెలియును.

సీటీలెక్క

... నిర్ధారణ చేయుటకు ఇంకను తహసీల్దారులకు ఇబ్బంది యుండుటచే ఇంకను ఈ విషయము గూర్చి గ్రామ పీలు జేను సాధ్యమైనంతవరకు ... దారుల యొద్దనుండి రిపోర్టుల తెప్పించిన ఈవిషయమున పూర్తి వివరముల ముందు ప్రకటింప యత్నింపబడును

పంటలెక్కలు

పట్వారియొక్క ఆంచనా పైన ప్రతి ఎకరము ఇంత పండునని తెలుపుట తప్ప ఇతర విధానము ఇది రకెదిదు లేదనియే చెప్పవచ్చును కాని కొన్ని స్థలములందు మాత్రము పొలములోతలపైన దీని లెక్క తేల్పబడుచున్నది

సరియైన లెక్కలను కనుగొనుటకై జిల్లాతాలూకాదారులను ప్రామాణికమైనవి వారు మిల్లు యజమానులతోను కృషికులతోను వర్తకులతోను విచారణద్వారా తెలిసికొన గలుగు ప్రయత్నములు సల్పబడుచున్నవి సాధ్యమైనంతవరకు అప్పుడప్పుడు పంటలగురించి నరిపోర్టులు ప్రకటింపబడెను ప్రభుత్వశాఖలకును పత్రికలకును వణిక్సంఘముల కును బ్యాంకి వ్యాపారులకును బ్రిటిషిండియా ప్రభుత్వము వారికిని రిపోర్టులు పంపబడెను ప్రతి బ్రిటను కెనడా ఆస్ట్రేలియా న్యూజిలాండు మరియు చికాగో విశ్వవిద్యాలయముల వారికిని ఈ రిపోర్టులు ఎల్లప్పుడుగా పంపబడెను

పొగాకు

పొగాకులెక్క అధికశ్రద్ధతో కూడుకొని యున్నది బ్రిటిష్ ఇండియా ప్రభుత్వమువారిచే ఆజ్ఞాపింపబడినటులనే ఇచ్చట పెరుగు నికోటినా టొబాకం (Nicotiana Tobaccum) పొగాకు ఎండిన పిదపనే లెక్కించబడుచున్నది.

చెఱుకు

చెఱుకుపంట రిపోర్టు గతవత్సర నివేదికయందు తెలిపినటుల ప్రభుత్వము వారి యాజ్ఞానుసారము 1339 ఫ మెహెరు నెల 14 వ తేదిన ప్రకటింపబడినది.

ధరలు

ధరలగూర్చి పక్షమునకొకసారి రిపోర్టు ప్రకటింపబడుచున్నది దీనివలన బజారునందలి సరుకుల యొక్క విలువ తెలియగలదు

వ్యాపారము

వ్యాపారలెక్కలు తెలియుటకుగాను కస్టమ్సు శాఖవారి సహాయమున మాసమునకొకసారి రిపోర్టు వివరములతో సహా ప్రకటింపబడుచున్నది ... తెలుపబడుచున్నవి. ... నిధికి రు 25392 ల నుండి రు 10478 లు ముద్రణా వ్యయము అధికారుల వేతనములకు, సరిపోగ రు 14614 లు మిగిలినవి

పారిశ్రామికము

పారిశ్రామిక లెక్కలు కొరకు కొంత సులభము నివేదికా కాలమున ... చేయబడెను

ఆయవ్యయము

1338 ఫసలి బడ్జెటు లో మంజూరి పొందిన రు 37457 లును గతవత్సరము నిలువ రు 925 లును కలసి రు 38382 లు ఆదాయము ఇందు రు 37584 కార్యాలయము అద్దె తపాలు ... నౌకరుల జీతములు మున్నగు ఖర్చులకు గాను సరిపోయెను రు 800 మిగిలినవి ... రిపోర్టు ... చేయబడును

ఇతరములు

జిల్లాగెజటియర్సు (District Gazetteers) ప్రకటించుట విరమింపబడెను. ఆదిలాబాదు వరంగల్లు నల్లగొండజిల్లాల గ్రామముల పట్టికలు ముద్రింపబడుచున్నవి ... ప్రకటింపబడినవి.

గ్రామ సమాచారములు

ఆలంపూరు

(స్వకీయ విలేఖరి)

జనాభాపడావిడి

మా తాలూకా జనాభా లెక్కలు విచిత్రముగా జరుగుచున్నవి. అన్ని తాలూకాలు యెట్లున్నదో యేమో పాఠకులకేగుర్తు కావి మా తాలూకాలో తహసీలుకచ్చేరీనిగే దార్ కొందరీపనికై నియుక్తులైయున్నారు వారు గ్రామములకు పోయి పింజారివాండ్లను, మీరెవరు" అని అడుగుచున్నారు. పింజరివాండ్లము అని చెప్పిన ఒప్పుకొనరు తురకలము అని చెప్పిన "కాదు" ముసల్మాను అని వ్రాయించుము అందురు తర్వాత మీ భాషయేమి అని వారు, "తెలుగు" అందురు. అం అట్లు మీరు ఉర్దూ మాట్లాడునట్లు వ్రాయించండి అని యనుచున్నారు ఇదేమి విచిత్రము చెప్పుటట్లు, వారు కొనక భావే తన యభిప్రాయము వ్రాయించుటకై వారి క్వెరథకారమిచ్చిరో తెలియదు తహసీల్దారు గారు చాల యుత్తమ స్వభావులు వారికీ సంగతి తెలుసునో లేదో విచారించగలరు. హిందువులైన కూడ మీరు ఉర్దూ వచ్చునా? అని విచారించగా తమకు రాదనిన అట్లుగాదు "హాఁ అని చెప్పుము" అని అందురట!

ఈ లెక్కలకు జనాభా లెక్కలను జమలను విచారించి వ్రాసికొను కష్టము ప్రభుత్వము వారికెందులకో? తమ కిష్టము వచ్చినట్లు తామే వ్రాసికొనవచ్చును ఇట్లు లెక్కలలో కొంచమైన అనుమానము కలిగిన యెడల ఈ లెక్కల కెంత గౌరవముండగలదు?

శ్రీసరస్వతీవిలాస పుస్తక భాండాగారము ఉండవెల్లి

ఈ గ్రంథాలయము అదినుండి చెన్నిపాడు గ్రామవాసుల సహాయ్యముపైననే ఆధారపడి యున్నది ఇప్పుడు మరింత ఉత్సాహముతో పని చేయుచున్నారు అక్కడ ఈ గ్రంథాలయము శాఖా రూపకమైన పఠన మందిరమేర్పరచి ప్రతి గురువారము పత్రికలు పుస్తకములు పై గ్రంథాలయము నుండి తెప్పించుక చదువు చున్నారు. ఇందుకు ముఖ్యులు శివారెడ్డిగారు స్వామిరెడ్డిగారు వీరు విద్యాభివృద్ధికి మిక్కిలి శ్రద్ధతో కృషిచేయుచున్నారు వీరి సహాయ్యము ప్రశంసనీయము. అందఱును నేర్చుకొనదగినది

కొల్లాపురం

(స్వకీయ విలేఖరి)

సప్తాహము

వర్తమాన మాఘ శు|| ౭ సోమవారం మొదలుకొని ఈ గ్రామమందున్న శ్రీ మదనగోపాల స్వామివారి యాలయంబున, శ్రీ బ్రహ్మచారి చంద్రపాటి శాల సుబ్బారామానంద యోగీశ్వరులచే శ్రీరాజరాజేశ్వరీ సప్తాహ మహోత్సవము పట్టాభిషేక, వసంతోత్సవములును, క్రమముగ ౯ దినములు జయప్రదముగ జరుపబడెను. ఈ మహోత్సవము నకు శ్రీ శ్రీ రాజాబహద్దరు వారు తమ సహజమగు నిరుపమాన యౌదార్యముల జూపి సహాయముచేసి భక్తిభావముల జాటిరి. ఈ దినములయందు దహోరాత్రములు భజన జరుగుచుండెను. విశేషముతో ప్రతిదినము బ్రాహ్మణులాదిగా గల సర్వ జనులకును సంతర్పణలు జరుపబడెను.

మహాజనసభ

ఫిబ్రవరినెల ౧ తేదిన పెంట్లవెల్లి గ్రామమునందలి "శ్రీమద్రామరాజ భూషణ భాషానిలయము" మహాజనసభ యొకటి శ్రీ మార్కే మహమ్మదు ముజఫరద్దీన్ సాహెబ్ జాగీరు ఆవాలదార్ గారి యధ్యక్షత క్రింద జయప్రదముగ జరుపబడెను. కొన్ని అవసర నిర్ణయముల ననుమతియు, సభ్యుల యెన్నికలును జరిగెను సభ్యుల ఫోటో తీసుకొనబడెను. ఈ గ్రంథాలయమును నూతనముగా స్థాపించి అభివృద్ధి

లోనికి తెచ్చుటయు పురజనుల ప్రోత్సాహించుటయు, సర్వవిధముల బాధ్యత వహించుచు మిక్కిలి శ్రమపడుచున్న శ్రీయుత చక్రపాణి నరసరాజు పతులుగారి మూర్తి భాషాభిమాన మెంతయు శ్లాఘనీయము

నల్లగొండలో హర్తాలు

౭-౨-౩౧ తేది శనివారము మధ్యాహ్నము గం ౧-౨ గంటలకు శ్రీయుత పండిత మోతీలాలు నెహ్రూగారు కీర్తి శేషులయిరను వార్త తెలిసెను ౧-౨ గంటలలో బాజారు చందమున ఈ వార్త గ్రామమంతయు వ్యాపించెను అప్పుడు తక్షణముగానే గ్రామమందలి దుకాణములన్నియు అకుటీడీల దుకాణములతో సహా మూసివేయబడెను మదన గోపాల్ అను నొక మార్వాడి వర్తకుడు దుకాణము మూయనందున గ్రామవర్తకులు సమావేశమై అతనితో క్రయవిక్రయములు జరుపకుండునట్లు తీర్మానించుకొనిరి

సాయంత్రము ౫ గంటలకు గ్రామమునందు బాజారు నూరుమంది వరకు వర్తకులును, యితర మహాశయులును, భజన ము చేయుచు ప్రవేశించి మీ శ్రీ|| ల ఆత్మశాంతి కొరకు ప్రార్థనలు సలిపిరి డాక్టరు టీ శర్మగారును, వి రామారావుగారును, మోతీలాలుగారి జీవితచరిత్రను వివరించిరి.

(హైద్రాబాదు న్యూసు సర్వీస్

మహిళా కేంద్రకళాశాల

ఈ కళాశాలకొఱకు ౧౩ లక్షలు కావలయుననియు, స్త్రీవిద్యాభిమానులు సహాయము చేయ వలయుననియు లేడీ ఇర్విను గారు ప్రకటించిరి

సమకాలాభిప్రాయములు

తపాలశాఖ వారి వ్యతిరేకవిధానము

తపాలశాఖ కొన్నిదినములకు ముందు ప్రకటించిన నోక ప్రకటనయందు ఈ సర్కారు శాఖాదాయములో ఇదివరకన్నదాని కెలుగనట్లు అధికాదాయము గలిగినదని తెలిపి యుండెను. ప్రతిశాఖయు ఆదాయము హెచ్చుచేసి చూపించుట వలన విశ్వాసపాత్రముగా ఆ శాఖయొక్క తపాలశాఖ సమర్థతకు నిదర్శనము. తత్కాలోద్యోగికి గౌరవమును గూడ అని చెప్పవచ్చును. కాని ఆదాయమునందధికమగుటయే దీని యభిప్రాయము గాజాలదు.

ప్రభుత్వము లేక పరిపాలనా విద్యుక్తములను ప్రజాసామాన్యము యొక్క సౌఖ్యమును, అభివృద్ధిని దృష్టియందిడి కొని విజయవంతముగా నెరవేర్చుట కొఱకే ప్రజలచే వివిధ స్వరూపములచే ద్రవ్యమును గైకొనుచున్నదను విషయమును ఎల్లప్పుడును ఉన్నతోద్యోగులు దృష్టిలో నుంచుకొనుట యావశ్యకము. దీనికన్న అధిక ద్రవ్యమును రాబట్టుట అన్యాయము. ప్రభుత్వమైనను ప్రజలనుండి ద్రవ్యమును గైకొనుట మరల వారికే వినియోగపరచుటకే. కావుననే ప్రభుత్వమునకైనను ద్రవ్యము సమకూర్చుటకేకాని, లేక ఇతరత్ర ప్రభుత్వముల ఆదాయములకన్న తన ఆదాయమే గొప్పదని గర్వించుటకేకాని తన రైతులచే ద్రవ్యము రాబట్టు నభిప్రాయము చెప్పవలను ఉండరాదు. ఒకవేళ నేప్రభుత్వమైన నిట్టి ప్రాయమున నుండెనో యా ద్రవ్యము నాక్రమించుటకు ప్రజల మనస్సులో దానికే బుద్ధిగల దాయములు వాగకిక ప్రభుత్వమునకు బోధించి పరిపాలించుటవలన ఆ ప్రభుత్వము యొక్క శాఖయొక్క తన ఆదాయమును వృద్ధిచేయుటమాత్రమే యభిప్రాయముగా నెంచుకొని దేశమునందలి సర్వసామాన్య పరిస్థితులను మనస్సునందుంచుకొనకున్నచో దాని ప్రాయముయొక్క వ్యక్తి దృష్టియందైనను బోధించినగాని కన్న నింకేమియు కాజాలదు.

మా టప్పాశాఖ ఆదాయము హెచ్చు చేయుటకు గాను నొక „వాణిజ్యశాఖ" గా నొనర్చి దీని ఉద్యోగులకును, సిబ్బందికిని అధిక అప్పాపి, మొదలగు శాఖోద్యోగులు పొందనట్టు హెచ్చు జీతములు నివ్వవలయుననుటకు మాత్రమే ఆదాయమునందధిక మొనర్చుచున్నదో మాకు తోచుటలేదు.

రైలుశాఖవలన మన ఆయవ్యయ పట్టికలో లోటు లేకుండుటయేగాక నిలువకూడ కలదు. మా ఆర్థికమంత్రి లు అధిక ద్రవ్యము కొఱలయునని గూడ చెప్పుదురు. కల్లడించియుండలేదు. తపాలశాఖవలన హెచ్చించుటచే ఆకారము చాలవరకు విదలక రైతులకు పడెను. ఇది వారుభరింప జాలనిది. పత్రికలుగూడ దీనిని భారమనియే తలంచినవి.

ఇప్పటిశాఖ నీ ఓ లు పార్సిళ్ళ నొక నూతన విధానము బ్రిటిషు తపాలశాఖవలె ఆవలంబించినది. నిజాం టప్పా కార్యాలయములో చే రోజులకన్న ఎక్కువ ఉండు గూడను ఉంచినచో వెర్పకు మొత్తముకన్న ప్రతి దినమునకు కొంత సొమ్ము హెచ్చు వసూలుచేయుచున్నను. ఈ పద్ధతి వ్యాపారులకు మిక్కిలి కష్టముగా నుండగలదు.

ఇప్పుడు టప్పాశాఖ ఆదాయము హెచ్చుచేయుటకై ఆవలంబించు పద్ధతులు ధనికులకు దప్ప, ఎవ్వరికిని తమకు గల్గునట్టి భారముగ నుండునని తెలియవలెను. అందుచే ఇది నాగరిక ప్రభుత్వ లక్షణములకు భిన్నమైనది. బ్రిటిషు ఇండియాలో ఇటులనే జరుగుచున్నదని కొన్ని ఇది టపా అదేశ్ర [illegible] చేయుటయు వినుట కొట్టి కారణము లేదు.

కాంగ్రెసు లేక హిందూదేశపు గొప్ప జాతీయ తరగతియొక్క గొప్ప ఆశయమునకు తన సంధి చర్చలలో, పన్నులు మొదలగు తగ్గింపవలయును, జాతియందలి గొప్ప భాగమునకు సౌఖ్యమును, కలుగుటకైనను „ఆరోగ్యము" లేక పన్నులలో „తగ్గింపవలయును" అను సూచనలను, తప్పక పన్నులు దృష్టి నిలిపినయును.

ద్వితీయ

ఆంధ్రమహాసభ - దేవరకొండ

౨౯, ౩౦, ౩౧ ఫర్వర్ది ౧౩౪౯.

నిజాం రాష్ట్రములోని ఆంధ్రులందరి అభివృద్ధి విషయములు చర్చించి తీర్మానింపబడును.

దేవరకొండకు, హైదరాబాదు, భోనగిరి, ఖమ్మముమెట్టు రైలు స్టేషనుల నుండియు, నార్కట్పల్లి, మిర్యాలగూడెము నుండియు మోటారు సర్వీసులు కలవు.

ప్రతినిధి రుసుము రు ౧ మాత్రమే.

వసతి భోజనాది సదుపాయములు చేయబడును. అట్టివారు వెంటనే తెలుప ప్రార్థన

దేవరకొండ, నల్లగొండజిల్లా — పగిడిమర్రి యల్లయ్య, ఆహ్వాన సంఘ కార్యదర్శి

నిజాంరాష్ట్ర

ఆంధ్రజన కేంద్రసంఘ సమావేశము - దేవరకొండ

రాబోవు ౨౯, ౩౦ ౩౧ ఫర్వర్ది ౧౩౪౯ ఫసలి మంగళ, బుధ, గురువారములలో దేవరకొండయందు సమావేశము కానున్న ద్వితీయాంధ్ర మహాసభ సందర్భమున కేంద్రసంఘ సమావేశము జరుగును. అప్పుడు ముందు సంవత్సరము లెక్కలు ఆదాయవ్యయ పరిశీలించబడును. గతిసంవత్సర వివేదిక చర్చించుట, క్రొత్త సంవత్సరమునకై సంఘ సభాసదుల నెన్నుకొనుట మొదలగు పనులు జరుగును. నియమముల ప్రకారము ఇంకను జిల్లాసంఘము లేర్పడలేదు కనుక రాష్ట్రములోని వివిధాంధ్రజన సంఘములు (గ్రంథాలయ సంఘములు, వర్తకసంఘములు, రైతుసంఘములు ఇతర విద్యాసంస్థలు) తమ ప్రతినిధులను ఈ సమావేశమునకు తప్పక పంపుటకు ప్రార్థన.

ఆంధ్రజన కేంద్రసంఘము, ఆంధ్ర కుటీరము, కిసిడిస్పెన్సరి బజారు, హైదరాబాదు — సురవరము ప్రతాపరెడ్డి బి ఏ బి ఎల్, అధ్యక్షులు; మాడపాటి హనుమంతరావు, కార్యదర్శి

మా టప్పాశాఖ ఈ నూతన పద్ధతి అవలంబించిన విమ్మట రాబోవు వర్షారంభమున నీ దేశమునందలి తపాలశాఖ లేదను తమ ఆదాయములోని నింత అధికమొనర్చెదని గర్వపడుట సాధారణమే. కాని ఇది విచారకరమే. అధికాదాయము కలిగినందున సామాన్య తపాల విక్రేతల యొక్కయు, విలువ తగ్గించెదరని విశ్వసించియుంటిమి. కాని అట్లు చేయుటకు బదులు, ఆదాయము నింకను హెచ్చు చేయుటకు మార్గము కల్పించబడినది. ఇట్లు ఆదాయము హెచ్చించుటకే మునకేగాని లేక ప్రభుత్వమునకేగాని ఎట్టి లాభ మొనర్చునని మేము ప్రశ్నించెదము. ఇందుచే జనసామాన్యమునందు సహింపరాని భారము లుత్పన్నమగును. తనకు జనసామాన్యముపై భారము పడనట్టియు, ప్రతికూల భావము లేర్పడకుండునట్టియు, యుపాయములే ప్రాశస్త్యములు.

(రయ్యత్ దక్కన్)

బాష్పాంజలి

పండిత మోతీలాలు నెహ్రూగారు పరమపదించిరను దుఃఖవార్త భారతదేశమున దావానల జ్వాలవలె వ్యాపించినది. కొన్ని సంవత్సరములనుండి నడచిన వృద్ధుడు అనేక యుద్ధముల నారితేరిన మహారథుడు చెరసాలబడిన దాదిరచ్చి న దేశ మాత సేవకై హారించిన వీరవరేణ్యమణి యగు భారతమాత పుత్రుడు. దోపిడుల కొలది ద్రవ్యమును గొనుచున్న ధన రాసుల నొక తృణమువలె భావించి సర్వస్వమును దేశమాత పాదపద్మముల కర్పించిన దేశభక్తాగ్రేసరుడు. ఎలవాలోకమంతయు రాజ్యాంగ సంస్కరణలు పొందిరి. స్వతంత్ర్యతచే గడగడ లాడింపజేసిన మహారాజకీయ వేత్త. ఛేదమునకు నెచ్చుచున్నప్పుడు కూడ దేశక్షేమము చింతించి స్వాతంత్ర్యము సంపాదించ గల్గిన సాహసి. కట్టుగుడ్డతో సహా బ్రతుకు దేశక్షేమమునకై ధారపోసిన ఆస్తిని తృణీకరించి దేశమునకు త్యాగము గావించిన మహాత్యాగి. కేవల దేహమునకై సర్వస్వము దేశమాత వాస్తవమునకై గ్రంథములు వ్రాసిన పండిత జవహరలాలువంటి పుత్రరత్నమునిచ్చిన భాగ్యశాలి. భారతదేశ స్వరూపము నాత్మయందు బ్రతికించిన

చేసికొనిన కొలది మహామహులలో మొత్తమొత్తగా లేకపోవుట సంభవము. స్వాతంత్ర్య సమరమునకై సర్వమును ధారపోసిన మహాపదవి నధిష్టించిన పండిత ప్రముఖులగు వారి యాయన యందు మూర్తీభవించి ఉన్నట్టుగాను, సంగ్రామము పరవశత్వమే వారి జీవితము. అది మహోత్కృష్టమైన ఆత్మత్యాగము వారికి భగవంతుడు శాంతిని ఇచ్చుగాక. అను కారణమే వారి మరణము సంతాపకరముగా కుటుంబమునకు భగవంతుడు ధైర్యమొసగుగాక.

(కృష్ణా పత్రిక)

H E. H the Nigam's State Railuay

మహాఘనత వహించిననిజాం స్టేటు రైల్వే

రంజాన్ సెలవులకును, ౧౯౩౧ ఫిబ్రవరి ౪, ౫ తేదులలో హైదరాబాదులో జరుగు తోటపంటలు కోసల్ ప్రదర్శనమునకు తగ్గింపు టిక్కెట్లు

రంజాను సెలవులకు తగ్గింపుటిక్కెట్లు ౧౦౦ మైళ్ళు దూరము గల యేరెండు స్టేషనుల కైనను లోగడ ప్రకటించినట్లు ఫిబ్రవరి ౪ వ తేదినుండి గాక ౧౧ వ తేది బుధవారమునుండియే నివ్వబడును. తోటపంటల కోసల్ ప్రదర్శనమునకు గాను ఇచ్చు టికెట్లు ౧౦౦ మైళ్ళ దూరముగల స్టేషనులనుండి హైదరాబాదునకు మాత్రమే ఒసగబడును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు ఆఫీసు, సికింద్రాబాదు, ౯ — ౨ — ౧౯౩౧ — (అనుమతిచే) ఇం. ఎ. ఖాన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు

గోలకొండపత్రిక
ప్రమోదూత నామ సంవత్సర మాఘ బ॥ ౯
బుధవారము


స్వరాజ్య యోధుడు

కట్టా, హిందూదేశము తన భవిష్యత్తును నిర్ణయించుకొను సమయమున, స్వాతంత్ర్య యోధులు కారాగారములందు మగ్గుకాలమున, దేశబంధు చిత్తరంజనదాసు, పాంచాలకేసరి లాలాజీ శిలాఘనీయుడగు మహాత్ములిరువురును బాసి లేమిపై, ఇక కానిచోల రాచపుత్రుడనదగు, భీష్మపితామహ పండిత మోతీలాలు నెహ్రూగారు అస్తమించిరి. అలనాడు దేశకీ వసుదేవులు తమ శిశువు నర్పించిన మాడ్కి భారతిమాత తన సుపుత్రుల నిట్లు గోల్పోవుటచూడ, కడగొట్టు పుత్రుడగువాడు రణరంగమున గెలుపొందునని తెలుపుట కవకాశము కలుగుచున్నది.

పండిత నెహ్రూ[illegible] రాచరివి గలవారు, దరిద్రనారాయణునకు మహాత్ముని యుపదేశము లకులోనై ముతకబట్టల కట్టుబాని, ప్యారిసుబట్టల నాలుగురోజుల వరకు దేశమాత మోల నాహుతి జేసి, దయ్యాదు సేనాని [illegible] కార్యముల మూడ లేక, దేశసేవకునిగా మారెను. నాటనుండి తన అంత్యకాలము దనుక స్వరాజ్య సేనానియై స్వరాజ్యవిధానము నిర్ణయించుటకు నయ సాధనముల సమకూర్చి పాండవాగ్రజుని బోలు శాంతిచిత్తతతో [illegible], దాను [illegible] భానునితో ముచ్చటించ స్వర్గప్రయాణము గావించెను.

మహాత్ముడు పితృతుల్యులో కన్నీరుమున్నీరుగా [illegible]చుచు ప్రజల సంతోషముగా నుండుడనియు, శ్రీ జే నెహ్రూగారు స్వరాజ్యము బడసితిమని తెలిపిరనియు, వక్కాణించిరి.

రాజప్రతినిధియును, ఇర్విన్ ప్రభ్వియును, భూస [illegible] రాళ్లములను పండితునిగూర్చి వగచిరి. నిజాం రాష్ట్రమందును, అంగా సికిందరాబాదు, రెసిడెన్సి బజారు లందును సమావేశక సభలు జరిగెను. కాని నిజాం ప్రభుత్వ సరిహద్దు లందు పండితునివంటి మహాపురుషుని గూర్చిన సభ యొక్కటైన కాదయ్యె. మాకు చేరినవార్త వలన కొత్వాలి బల్దా పోలీసు కమిష్నరేటు) వారు నిజాం ప్రభుత్వము సరిహద్దులందు సమావేశక సభ జరుపు విషయమున ప్రభుత్వసభ (ఎక్సిక్యూటివు కౌన్సిలు) కు వ్రాసిరని వినయుచున్నది. కాని ఆకార్యాలయము నుండి ఎట్టి జవాబైనను నేటివరకు రాదయ్యెను.



౧౩౩౯ ఫ. దై ౧౭ వ తేదినాటినుండి అమలులోనికి తేబడిన ౫౩ సంఖ్యగల పోలీసుగష్తి ప్రకారము సభలగూర్చి ప్రభుత్వాజ్ఞ అవసరమై యున్నది. ఇట్టిదానిని రద్దుజేయుటకు ప్రజలిదివరకే మొఱపెట్టకొనియుండిరి. ఫలితము మాత్రము లేదు. కే. జే. లైనవారి పట్ల తమ సానుభూతి చూపు నమకటిన ప్రజలకు కూడ నిట్టిగష్తి నడచుకొనుట [illegible]. రాష్ట్రమునందు విద్య వచ్చినవారు మాటికి మనకుండ, అట్టివారి వళల మూలమున ఏమిచేయుదురో యని ప్రభుత్వము భయపడనేల? రాష్ట్రప్రజలు ప్రభుభక్తి పరాయణులు. అట్టిమాకు ఎట్టి రాజకీయ విషయములలో పాల్గొనక సాంఘిక విద్యా విషయముల గూర్చి పనిచేయ పూనికొనిన సమయమున పీగష్తి వచ్చుటయు, చివరకు సమావేశక సభలు జేయుట యందును నిబిడములు దగులుటయు, దేశోద్ధరణ ద్రష్ట ముగా తమ దేమగును. కావున ప్రభుత్వమువారికట్టినను గష్తిగూర్చి పునర్విచారణ గావింతురని కోరుచున్నాము.

పండిత మోతీలాలుగారి నిర్యాణము

హైదరాబాదు పౌరుల సంతాపము

సమావేశకసభ హైదరాబాదు నగరము యొక్క నిజాంప్రభుత్వ సరిహద్దులలో జరుపుట కనుజ్ఞ నొసగబడలేదని ప్రముఖుల విచారము

ఫిబ్రవరి ౯ వ తేది సోమవారము సాయంత్రము ౫-౩౦ గంటలకు ఆర్యసమాజ యాగ దేవిడీ తోటలో హైదరాబాదునందుగల పది సంఘముల వైపున శ్రీ॥ శ్రీ॥ పండిత మోతీలాలు నెహ్రూగారి అకాల మరణముపై విచారము వెలిబుచ్చుటకు నానా మోల్వి సిరాజుల్ హసన్ తిరిమ్జి వకీలు హైకోర్టు గారి యాజమాన్యమున సమావేశకసభ జరిగెను. దాదాపు ౫౦౦ వందల ప్రేక్షకులు వచ్చియుండిరి. రాజా ధోండీరాజ్ బహద్దరు గారు, శ్రీ కిషన్ గారు, పండిత నందేరావు గారు పండిత కేశవరావుగారు మున్నగు ప్రముఖులు కూడ సభనలంకరించి యుండిరి. శ్రీనివాసరావు శర్మ బారిష్టరు గారు నాటి సభకార్యక్రమము నెన్నుకొనుచు నిట్లు వచించిరి — పండిత మోతీలాలుగారు పరలోక గతులైనవార్త తెలియగనే హైదరాబాదు పౌరుల పక్షమునుండి [illegible] కొత్వాలుగారి సముఖమున సమావేశక సభ జరుపుటకు అనుజ్ఞ నొసగుటకై దరఖాస్తు పెట్టితిమి. దీనిపై [illegible] రమ్మనుమని వారు తెలిపిరి. అదే ప్రకారము నేను వారి కడకు పోగ పండిత మోతీలాలుగారు రాజకీయ నాయకులగుటచే కొత్వాల్ చేను అట్టి సభ్యతలను నీకై అనుజ్ఞ నొసంగుటకై ప్రభుత్వ సభకు వ్రాసితిమని వారు తెల్పిరి. అజ్ఞ నొసంగక పోవుటకు ముఖ్యమైన కారణము తెల్పిరో వారు తెలియుటలేదు. పండితుగారి మరణముపై విచారము తెలిపెదమన్న అనుజ్ఞ నిచ్చుటలేదు. మహమ్మదలి గారు గతించినపుడు సమావేశకసభ జరుపుటకై అనుమతి నొసగుబడెను. గారి కౌను [illegible] జరుపుటకుమాత్ర మను నిచ్చిరి, మహారాజాగారు రాజకీయ నాయకులు కారుండిరా! రాజప్రతినిధియగు ఇర్విను గారును [illegible] వారి మరణము విచారమును వెలిబుచ్చిరి. భారతదేశమందంతటను విచారము వెలిబుచ్చబడెను. ఇదియంతయు జరుగుచున్నను మా ప్రభుత్వమువారు అనుజ్ఞ నొసగక పోవుట సోగ్యమైన విధానము కాదు అని చెప్పుచు సభాధ్యక్షతకై మౌల్వి సరాజుల్ హసన్ గారి పేరు సూచించిరి. తరువాత పండిత మాడపాటి హనుమంతరావుగారు ఈ తీర్మానమును ఆమోదించుచు సభ సమావేశ పరచుటకు బలవత్తరమైన కారణము గష్తినెం (౫౩) దీనిని రద్దుచేయుటకై ఎన్నియో సభలు చేయించితిమి ఎన్నియో దరఖాస్తులు పెట్టుకొంటిమి కాని నిష్ఫలమయ్యెను. కనుక మాకు చాల చింత కలిగినది. మా యువకులు ఈ గష్తిని రద్దుచేయుటకై ఏ యుపాయము తలపెట్టిరో అది కార్యరూపము దాల్చిన మిగుల బాగుండెడిదేమో అని తెలిపిరి.

అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసమున నిట్లు వాక్రుచ్చిరి —

నేడు దుఃఖదినము. భారతదేశమందలి యొట్టి సంక్షుబ్ధ సమయమున హకీం అజ్మల్ ఖాన్ సి ఆర్ దాసు, లాలా లజపత్‌రాయి, మహమ్మదలి గారలు మనలను వీడిరి. ఇప్పుడు పండిత మోతీలాలుగారు మన క్లిష్ట సమయమున భారతభూమికి వీరి యవసరమున్నప్పుడు మనలను విడిచిపోయిరి. వీరి వాక్చాతుర్యము, బుద్ధికౌశలత, మాతృదేశ ప్రేమ రాజకీయ విజ్ఞానము త్యాగము దేశభక్తియు ప్రపంచఖ్యాతి బడసెను. వీరి మరణమువలన హిందూ మహమ్మదీయులకే కాక ప్రపంచమంతటికిని తీరని లోటు కలిగినది. భారతీయు లెన్నటికిని [illegible] బాగు దురదృష్టము పండితజీ స్వాతంత్ర్యము నాక్రమించుకొనుటకై తమ కుటుంబమును కూడ త్యాగమున కర్పించిరి. భారతీయులకు రాజ్యాంగ విధానము తెలియజేయుటకు శక్తి లేదని బర్కెన్ హెడ్ ప్రభువు అని యుండెను. కాని వారి యసత్యమునకు నెహ్రూ నివేదికయే నిదర్శనము. భగవద్గీత యందు శ్రీకృష్ణభగవానుడు అర్జునునికి బోధించినట్లు జన్మ మరణ ప్రత్యయములు లేవు. పండితజీ భౌతిక శరీరము వీడుచున్నను వారి యాత్మ సర్వదా ప్రకాశించుచునే యుండగలదు అని తెలిపెను. రామచంద్ర నాయకు బారిష్టరుగారు మొదటి తీర్మానము ప్రవేశపెట్టుచు నిట్లు ప్రసంగించిరి. దురదృష్టవశమున హైదరాబాదు పౌరులు పండితజీ గూర్చి శోకించజాలకున్నారు. దేశమందంతటను సమావేశక సభలు జరిపి సంతాపము వెలిబుచ్చుచున్నారు. బ్రిటిషు ఇండియాలో లేని అటంకము ఇచట నేలకో? బ్రిటిషువారే పండిత మోతీలాలు గారి మరణమునకు సంతాపము వెలిబుచ్చుచుండ వారి [illegible] నిజాం ప్రభుత్వము. కేవలము [illegible] ఈ నగరము హిందూస్థానమందలి పట్టణములలో అయిదవదిగా [illegible] విద్యాభివృద్ధి [illegible], నున్నత [illegible] నిర్మించుటచే ఎన్నటికిని ప్రఖ్యాతి గాంచజాలదు. కేవలము విద్యాలయములచేతనే ఇది వృద్ధి గాంచునని తలంచుట ఆశియా? ఈ సభ జరుపుకొనుటకు అజ్ఞ నివ్వక పోవుటచే రాష్ట్రమునకు, రాష్ట్రాధిపతికిని, అవమానము కలిగినది. పండితజీ మరణమును ముఖ్యముగ హైదరాబాదు నందు హిందూ మహమ్మదీయుల యైక్యత అవసరమని నుడివిన చివరకు ఈ తీర్మానము ప్రతిపాదించిరి —

"హైదరాబాదు యొక్కయు, బేరారుయొక్కయు, పౌరులుగల యీ సభ మాతృభూమికై ప్రాణముల నర్పించిన నేతయు ముఖ్యముగ ఈ క్లిష్ట పరిస్థితులలో అవసరముగనున్న, పండిత మోతీలాలు గారు మనల్ని వీడిపోయినందు లకు విచారము వెలిబుచ్చుచు వారి మరణమువలన తీరని లోటు కలిగినదని తలంచుచున్నది. వారి వంశీయులకు సానుభూతి దెలుపుచున్నది."

తరువాత పండిత కేశవరావుగారు ఈ తీర్మానమును బలపరచుచు బహిరంగసభల కొటంకము గలిగించు గష్తిని రద్దుచేయుటకై తామంతా ప్రయత్నించితిమి కాని నిష్ఫలమయ్యెను. కౌంసిలు [illegible] సభనుండి [illegible] దీనిగూర్చి ఆలోచించి గష్తిని రద్దుచేయుదురని ఆశించుచున్నాము. [illegible] దీనిని రద్దుచేయుట [illegible] మా యువకులకు [illegible] యున్నదనియు, నాటి సభ సమావేశక సభ యనియు, మోతీలాలు గారు పితృపితామహునివంటివారనియు, తెలిపిరి. పండిత దిగంబరరావు [illegible] గారు కూడ ఈ తీర్మానము నామోదించుచు ఉపన్యసించిరి. తరువాత ప్రేక్షకులందరును లేచి నిలిచి తీర్మానము నామోదించిరి.

ఈ తీర్మానము పండిత జవాహరలాలు నెహ్రూగారికి పంపుటకు అధ్యక్షునకధికారమొసగబడెను. [illegible] తీర్మానము [illegible]. చివర పండిత [illegible] ప్రతిపాదించిరి. గోపాలరావు [illegible] బలపరచిరి. సభ రాత్రి ౯-౩౦ గంటలకు ముగిసెను.

పల్లెటూరి బళ్లు

(చిత్రిగుప్తుడు)

శుద్ధస్వదేశీ

ఇసుక, కట్టెపలక, కోవుబలపము, తాటాకుల పుస్తకములు, బియ్యము మాడ్చి పిసి, గోందు కలిపి సిరా, లొద్దుగట్టి స్వదేశీవస్తువులే మన ప్రాచీన పద్ధతి బడుల పరికరములు. అన్నియు స్వదేశీయే. వారి కంటెయేటి దేశాభిమానమో పాపము.

నేను నలుపది యేండ్లక్రిందటి విషయములు— అనగా మాచిన్నతనమున మేము చదివికొనిన పద్ధతిని గురించి దుంచుకొ యీకాలపు నవనాగరికులకు తెలుపుదమని తలచియున్నాను. ఇప్పటికిని పల్లెలలో పూర్వపు సమూనా చాలవట్టు మార్పులేకుండగ జరుగుచున్నది. ఈ వ్యాసములో పూర్వకాలములో మన ఆంధ్ర దేశమందు ప్రాథమిక విద్యాపరిస్థితు లెట్లుండెనో నివేదించెదను.

గుడియే బడి

ప్రతిపల్లెలో శివాలయమో కేశవాలయమో పాఠశాలగా నేర్పాటుచుండెను మన విద్యకు కూడ దేవభక్తిని ముడిపెట్టి యుండిరనవచ్చును. ఈ దేవాలయము లో పంతులులేక అయ్యవారు నాకచోనొక తలవాకిపై కూర్చుని లొద్దు చేత బట్టికొని పాతపొత్తు రావణాసురుడో యేమోయను టు పిల్లలకు గోచరించు చుండెడివాడు. లొద్దయనగా బట్టపేలికలతో పేడిన కొరటా! అది రెండు బారలకు తక్కువ పొడవున నుండదు. అనగా "పంతులయ్య" చుట్టును కూర్చున్న తావునుండియే పిల్లల నందరకు నాలొద్దుతో మర్యాద నేర్పెడివాడు. నేటికాలము లో సర్కసులో గుర్రము నాడించువారు పట్టుకొరడా యంత పొడవున నుండెడిది.

పూజారియే పంతులయ్య

ఆ దేవాలయములో పూజారిగా నున్నవాడే యొకానొక జంగమో సాధారణముగా విద్యాబోధచేయువాడు. బ్రాహ్మణుడు చదువుచెప్పగా నెచ్చటను నేనుజూచలేదు కాని పూజారిదొరకకున్న భట్టురాజో లేక కాపో యీపనిని నెరవేర్చెడివాడు. ఇట్టి పాఠశాలలో బాలురకు బెంచీలు, కుర్చీలు ఏమియులేవు. "ఓనమాలు" నుండి "పేరులు వ్రాయువరకును "ఒంట్లు" నుండి "ఎక్కాలు"పూర్తియగు వరకును ఇసుక మీదనే బాలురు చదువు నేర్చెడివారు. కావున పాఠశాలలో సగము భాగము ఇసుకతో నిండి యుండును. మిగత భాగము లో భాగవత భారతము చదువు పెద్దబాలురు కూర్చునువారు.

బడికాలము

ఈ కాలము బాలురు ప్రొద్దున ౧౦ గంటలనుండి మధ్యాహ్నము ౧ గంటవరకును మరల ౩ నుండి సాయంత్రము ౫ గంటల వరకును చదువుకొందురు. అనగా ౫ గంటలు చదువుకొందురు. కానిమావీధిబళ్లలో నట్లుగాదు. తెల్లవారకముందే మేము బడికిపోవలయును. ఎవరు ముందో యెవరు తర్వాతవత్తురో బడిపెద్ద యొకపలకపై వ్రాయును. తెల్లవారు కాలమునుండి సుమారు ౯ గంటల ప్రొద్దువరకు చదువుకొందుము. అప్పుడు "నాష్టా" కొరకు యింటికి వెళుదుము. దీనిని మా పోటుమాటలో "గొల్లలబళ్ల ప్రొద్దు" అనెడివారము. "నాష్టాకు పోవునపుడు అయ్యవారు హాజరీ తీసుకొను (అనగా ....మీద పేరులు) ....మొదట వచ్చినవాని అరచేతిలో లొద్దుచే శ్రీ కారము వ్రాసి

పెట్టును. రెండవవాని చేతిలో లొద్దుచే చుక్కపెట్టును. తర్వాతమూడవ వానికి ఒక్కదెబ్బ, నాల్గవవానికిరెండు, ఈ ప్రకారము సిల్సిలాగా శిక్షవిధించును. ఈ యాచారము చేమకూర వేంకటపతి కాలములో నున్నట్లు, అనగా సుమారు ౩౦౦ సంవత్సరముల క్రిందటనే యుండెననుటకే క్రిందివిజయ విలాస మందలి పద్యమే నిదర్శనము.

చ॥ జలరుహగంధి పీనులపనల్
నవసంఖ్యవదేల లెక్కనుకా!
తెలియ నఖాంకురాళి నెల చేడియ
నైతిము తాను చుక్కనుకా॥

ఇక్కడ స్త్రీ వర్ణనలో నాయిక యొక్క గోరులు చుక్కలవలె నున్నవని అంటలో విశేషము లేదు. విశేషమేమన చుక్కలు సహితము ఈమె గోరుల చూచిన రెండవ స్థానము వహించునవే అని చమత్కారముగా చెప్పుటయే! అనగా మొదటి విద్యార్థికి శ్రీకారముపెట్టిన తర్వాత రెండవవాని చేతిలో చుక్క పెట్టుటచే చుక్కను పొందినవాడు రెండవ స్థానమువహించినట్లు నక్షత్రములు (చుక్కలు) సహితము ఈమె గోరుల సామ్యము పొందలేక రెండవ స్థానమే వహించినవని ధ్వని.

తర్వాత మరల మధ్యాహ్నము "సెత్తిమీదిపొద్దు" ప్పుడనగా ౧౨ గంటలు కొట్టినప్పుడు

"సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి" అని సరస్వతీ స్తోత్రముచేసి ఇసుకపై శ్రీకారము వ్రాసి యిసుకకు నొసలంటి మొక్కి శ్రీకారము తుడిచి నొసలు తుడుచుకొని భోజనమునకై యింటికిపోవు వారము.

మరల భోజనానంతరము వచ్చి సాయంకాలము ౬ గొట్టువరకు చదువుకొని యింటికిపోయి మరలవచ్చి రాత్రిదీపములు పెట్టు వేళయందు

"దీపంజ్యోతి పరబ్రహ్మం"

అని సందెవార్చి యింటికిపోవు వారము ఈ కాలములో పిల్లకాయలకు దేవుడు దైవము ఏమిన్నీ లేనట్లున్నది. ఏమైన నుండినమన పిల్లకాయలు క్రిస్తాను బళ్లకుపోయి "ఓ పైలోకమందుండు తండ్రీ మాదినము రొట్టెముక్క మాకియ్యుము" అని ప్రార్థన కిరస్తానువారితో బాటిగ నిలబడి కండ్లుమూసికొని నెత్తినటోపీదీసి తలనేలకు వేసుకొని ప్రార్థింప వలసినదే. ఇకమన ఉస్మానియా విశ్వవిద్యాలయములో ముందెట్టిటి ప్రార్థనా పద్ధతులేర్పాటు చేయుదురో చూడవలెను.

మా కాలములో గంటల (టైము) ఏర్పాటు లేదు. స్త్రీల కంకణములవలె మాచేతులపై గడియారములు మాకులేవు. మేము సూర్యభగవాను నీడను జూచియే టైము నిర్ణయించుకొనెడి వారము

పూర్వకాలమందు మనదేశములో గంటల లెక్కలేదు. ఒకవిధముగా గడియలలెక్కయుండెను. ఇంగ్లీషువారు వచ్చిన తర్వాత దినమునకు ౨౪ గంటలేర్పాటయ్యెను. కాని మనపూర్వులకు పగలు ౩౦ గడియలు రాత్రి ౩౦ గడియలు పూర్వకాలము నీటి గంగాళములో నొక కొలత గిన్నెకు అడుగున కొలతప్రకారము బొక్కపెట్టి నీటపై యుంచెడివారు. ఆ గిన్నెలో రంధ్రము ద్వారా నీరు పూర్తిగా నిండినవెంటనే యొకగడియయనిలెక్క. మరల ఆ గిన్నెలోని నీరు తీసివైచి నీటిపై దానిని విడుతురు. ఇట్లు గడియల లెక్కపెట్టి రాజుల యిండ్లమువద్ద గంటలు కొట్టెడివారు. శ్రీనాథుని కాలములో ఓరుగల్లు పట్టణములో నిట్లుచేయుచుండిరని యీక్రింది పద్యమువలన తెలియగలదు:—

మ॥ ఉడువీథిన్ శిఖరావలంబియగు
నంధ్రోర్వీశు మోనాలపై
గడియారంబున బ్రోసెరెండెని
మిదుల్ ఘంటా ఘణాత్కారముల్
నడచెన్ భానుడు పశ్చిమంబునకు
వైశ్యా పూట కూటింటికిన్!
గుడువంబోదము లెక్కయిచ్చి
కదునాకొన్నార మిప్పట్టునన్॥

——— క్రీడాభి రామము.

ఇచ్చట "రెండెనిమిదుల్" అనగా ౧౬ గడియలు కొట్టిరని యర్థము. అనగా మనకాలము ౧–౫౪ గంట మధ్యాహ్న సమయమని భావము.

ఈకాలములో ప్రతి శుక్రవారము సెలవు. అంగ్రేజీ యిలాకాలో స్కూళ్లకన్నింటికిని శని, ఆదివారములందు సెలవులుండును. కాని మాకాలములో నట్లుకాదు. ప్రతి అష్టమికి సగముదినము సెలవు. అమావాస్య పాడ్యమి రెండు దినములు పున్నమ పాడ్యమి రెండుదినములు నెలకు ఈప్రకారము నాలుగు దినములు సెలవు. పున్నమ అమావాస్య సెలవులంటే మాకు చాల ఆనందము. ఆ సెలవు దినమును "పలక పూజ" అనెడివారము. ఎందుకనగా యెవరి పలకలపై వారుబలపముతోను జాజుతోను తెవరికి తోచినట్లు వారు చిత్రించి పలకలన్నియు ఒక చోట పెట్టుదురు. ఇదియే మా డ్రాయింగుక్లాసు అనవచ్చును ప్రతి పిల్లకాయయు నింటినుండి కొన్ని జొన్నలు తెచ్చువాడు ఆ జొన్నలలో కొంచెము కోమటింటికి పంపి పప్పులు బెల్లము తెప్పించి పలకలకు నైవేద్యముపెట్టి మా పంతులు మాకు పంచిపెట్టి వాడు.మిగత ధాన్యమంతయు తనయింటికి కొకపిల్లకాయతో మోయించుకొని పోవువాడు.పండుగ లెప్పుడైనవచ్చిన అయ్యవారు సెలవిచ్చువాడు. నాగపంచమికి కొబ్బరి గిన్నెలను మేమయ్యవారికిచ్చు చుంటిమి.

మాకాలములో మేము తెల్లవారినుండి రాత్రి వరకు చదువుకొనువారమగుటచే నాయంత్రము ఆడుకొనువారము కాము అందుచే మేము బడిలో నవ్వువారు లేనప్పుడంతయు నాడుకొనువారమే. మరియు పలక పూజ అయినతర్వాత రెండుదినములు చెట్లు గుట్ట పట్టుకొని రాత్రింబగళ్లు కసిదీర ఆడుకొనెడి వారము.

పాఠములు

Time Table

"ఓనమాలు," కాకుస్నము, ఒంట్లు, ఎక్కాలు,కాసులంకె, (లేక బొట్లంకెలు) కొలతలు, లెక్కలు, నరసింహశతకము, సుమతీశతకము, ఇది (ప్రైమరీ) ప్రారంభ విద్యలు. తర్వాత "పలుక వ్రాయుట" అనగా చెప్పినపద్యము వ్రాయుట, భారతము భాగవతము చదువుట, వడ్డీలెక్కలు వేయుట. చిక్కువ్రాతగల జాబులను చదువుట. ఇవి (హైస్కూలు) హైదర్జాకు చేరిన విద్య. వీటికి తోడు అమరము, ఆంధ్రనామసంగ్రహము, చదివి తర్వాత "గొట్టు" పద్యముల అర్థము చెప్పనేర్పు కలిగి వారివారికొరకు జాబులువ్రాసి పత్రాలు వ్రాసి పురాణముచెప్పే వ్యక్తిత కలిగిన దనినవాడు బీ. ఏ. ప్యాసు అయినాడన్నమాటయే! ఇవి మా కాలము విద్యలు.

మావిద్యా ప్రణాళిక (Course) మాకాలమందే కాక పూర్వకాలమందు కూడ నిట్లేయుండి యుండును. అనేకవందల సంవత్సరములనుండి యీ యాచారము వచ్చియుండును కావుననే చంద్రి

శేఖర శతకకారుడు తనశతకములో నిట్లువ్రాసి యున్నాడు.

ఉ॥ నన్ను పదించె బాబు సిత
నాడు తమాషగ బాగతంబురా।
మాన్నము భారతంబును తమాషును
కిందియునుంచె వచ్చునే।
నన్ని నదుండగాని బవు
మొత్తము నోరికబావ నాండ్లునా।
కన్ననలొజ్జటుండు పలు
గాకులు మూర్ఖులు చంద్రశేఖరా॥

ఈపద్యమువలన నాకాల భాగవతము, రామాయణము, భారతము చదువ నేర్చిన బ్రాహ్మణులతో సమాన పాండిత్యము సంపాదించి నట్లు భావించినట్లున్నది. "కిందికి ముందెవచ్చు" అనగా ఇసుకలో (నేలమీద) వ్రాయునట్టి అక్షరముల చదువు అని యర్థము. ఇదే శతకమందొక పద్యమిట్లున్నది:—

ఉ॥ మూరెడు పెద్దవస్తకము
ముందరగా నెనదించి మొక్కయా।
కారుచిదాండ్ల కానములు
గట్టిగ చెప్పలెత్తలకిందునీ।
శారదమాయిదేంది నది
స్రాలిచు మొక్కటి మట్టియచ్చరా।
బూరికె నేలపాలసను
నూరకమూర్ఖుడు చంద్రశేఖరా॥

"మూరెడు పెద్దవస్తకము" అనగా తుంటి యాకుల గ్రంథము. "మట్టిరొచ్చరా బూరికె నేలపాలు" అనట నేలపై దిద్దిచెప్పుటను వర్ణించునది.

ఇక ప్రాతఃసమంది సాయంకాలమువరకు మా పాఠక్రమము (Time Table) యెట్టిదో చూడుడు. తెల్లవారకముందే చీకటిలో మేమిట్లు పాడుచుంటిమి.

"తెల్లవారెను తూర్పుదిక్కున
తెరలితిమిరము గుహాలు దూరెను
అల్లనల్లనవికసెకమలము
లుడిగెకుముదములు
"మొల్లవిరులకు తేటి కదుపులు
మొనసి జుమ్మని మోత లెగయగ
అల్లనల్లనదీపకళికలు

ఈవకారిముగా పాడుచుంటిమి నాకు తర్వాతి పద్యములు జ్ఞాపకము లేవు ఎప్పుడైన లభించిన పత్రికలో పూర్తిగా ప్రకటింతును. చలికాలములో నగవు నూగుచూ జడిమెత్తుకొని పాపి పల్లు అందఱును నొక్కపట్టున రాగముతో మనోహరముగా పాడుట యెంత యానందమో ప్రాతఃకాలము వారికి దరకురు తెలిసినదే. ఈపాట పైన తర్వాత "మేలుకొలుపు" పాట లిట్లు పాడుచుంటిమి.

కృష్ణా! మేలుకొనవే!
మేలుకో నవనీత చోర!
మేలుశ్యామల వర్ణ గిరిధర
మేలుకో సింహాద్రినాథ!
మేలుకో వయ్యా! కృష్ణ

ఈ ప్రకారము" పాడుచుంటిమి ఇంటిలో పెద్దలు రును. ఎవరి పాఠముల్లవారు చదువుదురు మధ్యాహ్నము ఉత్తరముల చిక్కు విడదీయుచుంటిమి. లెక్కలు చెప్పిన పద్యము వ్రాయుచుంటిమి సాయంకాలము లెక్కలు. ప్రతిదినమును నిదే ప్రకారము.

పాఠశాలయె కారాగృహము

సాధారణముగా పంతులయ్యయే పిల్లలపాలిటి యముడు. కొట్టనేర్చని పంతులు తెలివిలేని వాడని భావింపబడు చుండెను. అందుచే సర్వసాధారణముగా పంతుళ్లు కూర్చుండగానే బడియనిన మాకు మహాభీతి అనేకమారులు మేము బడికిపోక పసులగాడిలోనో పెద్దకొగుల మూలననో కిమ్మనక నిశ్శబ్దముగా దాగుకొను వారము. అక్కడికిని పంతులు మమ్ము నదలక పోలీసువారివలె యిల్లుశోధన చేయించి మూలలనుండి దొంగలబయటకులాగినట్లు మమ్ము పిల్లలచే లాగించెడివారు. అబ్బ అమ్మవచ్చి నట్లు గాలబలబ కొట్టుకొనినను విడక కాళ్లొకరు చేతు లొకరు పట్టుకొని శవముగా మోసికొని పోవునట్లు మోసుకొని పోవువారు. పాపము! శవముకదల కుండును. పిల్లలుమాత్రము కంటికి మంటికి నేకధారగా నేడ్చుచు లబలబ కొట్టుకొనుచు దారంతయు నొకటిచేసి గిజగిజ తన్నుకొనుచు గుర్యాణా బద్ధులై మోసికొనిపోవు విద్యార్థుల మాతాభగినులతిట్టుచు తుదకు పంతులవారి యెదుటకు గొంపోబడెడు వారు.

ఇంటిలో చిన్నపాపలు పోరుపెట్టి వస్తువు సహితము తల్లులు వారితో "పంతులయ్య ను పిలుపురా" అనుటయు, లేక "పీనిని బడికితీసికొనిపో" అనుటయు సాధారణముగా వినుచుండెడి వారము. ఇట్టి పంతులు కేవలము చదువుచెప్పు వాడే కాక తల్లులకు పట్ట శక్యము కాని బాలురకు "బూచి" యై వర్తించెడివాడు.

శిక్షావిధానము

ఈకాలములో (Get up on the bench) బెంచీయెక్కు అనుటయు, (Hold up the hand) చెయిపట్టు అనుటయు, (Get out) బైటికిపో అనుటయు ముఖ్యమైన శిక్షలు. ఇట్టి శిక్షలు మాకాలములో నుండిన క్షేమముతో యానందించి యుందుము. కాని మాకేర్పాటైన శిక్షాస్మృతియే వేరు.

అయ్యవారి "గుంజీళ్లు" మొదలగునవి మోపుటకు తరువాత కంకారముచేయుట - యవి అన్యాయమని తెలియదు అందు పెట్టుట ... [illegible] బాలురను వంగబెట్టి వీపుమీద ఇటుక పెట్టి ... టిని మోయించెడివారు ... వీపున కొట్టించెడివారు. కోదండమనగా దూలమునకు త్రాడుకట్టియుంచి దానిపై బాలుని వ్రేలాడ నట్టించుట కోదండమందు క్రింద ముండకంప పెట్టుచు పంతుళ్లుండిరి. చేతులు నొప్పికెత్తి పట్టువదలి క్రిందపడి ముండ్లు గ్రుచ్చుకొనునట్లు యిట్టివేర్పాటు కొన్ని వేళల "గోడకుర్చీ" కూర్చునటేయుచుండెడివారు అనగా కుర్చీవలెనే గోడకానుకొనుట. నడుము కాళ్లు రెండు నిమిషములలో పీకులాడును. అటుకానిచో "తొడపాశము" పెట్టుచుండెను అనగా తొడను పించుట. దాని బాధ అనుభవించినవారికే యెరుక. అన్నిటికన్న సులభమైనది "బింగులు పెట్టించుట" అనగా తన చెవులు తానే పట్టుకొని "చాలు" అనువరకు కూర్చునిలేచుట, వీనిని బిస్కీలు అని కూడయందురు. ఈ శిక్షలన్ని యుశరీర వ్యాయామము లేనిలోపము నొకవిధముగా పోగొట్టు చుండెను.

ముగింపు

ఇది మాకాలపు బళ్లచరిత్ర నిజాము రాష్ట్రములో నేటికిని పై విధముగా పల్లెటూళ్లలోనేగాక హైదరాబాదు నగరములో సహితము పై ప్రాత పద్ధతి సర్వార్థ దాయకము. ప్రకృతముగా కొట్టుటచే పిల్లలు మెప్పుపాటు ౧౨ గంటలు చదువు చెప్పుట చేతను మూర్ఖులగుట, చరిత్ర భూగోళము మున్నగునవి చెప్పకపోవుటచే పా పంచిక జ్ఞానము లేకపోవుట సంభవించినది. కావున బహుకాలము నుండి ఆ బళ్లలో నెవ్వరు గొప్పవారు జన్మించ లేదు. ఇకనైనను ప్రాచీనపద్ధతిని వదలుకొని ప్రస్తుతమందును నవీన పద్ధతులపై చదువు చెప్పుట మంచిదని మా నిజాము రాష్ట్రమందలి పల్లెటూరి సోదరులతో మనవి చేసికొను చున్నాను.

కృష్ణార్జున సంవాదము

లేక

గయోపాఖ్యానము

ప్రాచీనకవియు తిమ్మరుసుఅల్లుడును

౪ వందల సంవత్సరముల క్రిందటి కవియునగు నాదెండ్లగోపప్రధానిచే ప్రణీతము.

ద్విపద కావ్యము

పుటలు— (౮౦) వెల. (౦-౬-౦

శ్రీ శేషాద్రి రమణ కవులచే పీఠిక వ్రాయబడినది

దొరకుస్థలము —గోలకొండబుక్ డిపో సుల్తానుబజారు దక్షిణ హైదరాబాదు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 నం. ఆర్. మూర్తి బ్రాంచు మేకరు & స్టాటిషనర్ గౌలిగూడ

2 నా. శారీరంకరవర్మ రెసిడెన్సీబజారు

టి. ధర్మయ్యాచార్యులుగారు భువనగిరి జొన్నలగొండ

REC No N 45 ALG No. M. 2180

గోలకొండపత్రిక
(సూపు బజారు హైదరాబాదు దక్కన్

సంవత్సరము చం

రు. ౭—౦—౦

అర్ధ ,, ౩—౮—౦

విడి పత్రిక ౦—౧—౪

Printed and published by G Ramakrishna Reddy at Golakonda Power Press, Hyderabad, Editor K Balakrishna Reddy